Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774


Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 126 | Firday 18.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 126 | శుక్రవారం 18. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

అదే గోతిలో మిమ్మల్ని...

## పడేశాడు

టీటీడీ కేంద్ర బిందువుగా రాజకీయ దుమారం
కూటమి నేతల రాజకీయాల పట్ల నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడంలేదన్న శ్యామల
ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ ఫైర్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : టీటీడీ కేంద్ర బిందువుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల స్పందించారు. నాటి నుంచి నేటి దాకా కూటమి నాయకులు ఆ ఏడుకొండల వాడి చుట్టూ రాజకీయాలు చేయడం చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి అంటూ కల్తీ ఆరోపణలు చేసిన కల్తీ నాయకులూ... మరి ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ మండిపడ్డారు. తిరుపతి వెంకన్న సన్నిధిపై డ్రోన్ తిరగడం మీ అసమర్థతకు మిగతా 2 లో

రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం...

# కోర్టులకు లేదు

సుప్రీంకోర్టు వ్యాఖ్యలను తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి




న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు మిగతా 2 లో

భవిష్యత్తులో మరిన్ని విజయాలు...

## సాధించాలి : సీఎం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు
యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపికైన రామ్మోహన్ నాయుడు
కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపిన చంద్రబాబు
రామ్మోహన్ కృషి, నాయకత్వ పటిమకు లభించిన గుర్తింపు అని ప్రశంస
తెలుగువారికి, దేశానికి గర్వకారణమని వెల్లడి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (WEF) 'యంగ్ గ్లోబల్ లీడర్' (YGL)-2025 గా ఎంపికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల చంద్రబాబు స్పందిస్తూ, ఇది రామ్మోహన్ నాయుడి అంకితభావం, కృషి, దార్శనికతకు లభించిన సరైన గౌరవమని కొనియాడారు. "యువ వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు ప్రపంచ వేదికపై 'యంగ్ గ్లోబల్ లీడర్'గా గుర్తింపు పొందడం మిగతా 2 లో

హైకోర్టులో మిథున్ రెడ్డికి...

## కొంత ఊరట

కొంత ఎదురుదెబ్బ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన రేపు ఉదయం తమ ముందు విచారణకు హాజరుకావాలంటూ సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో మిథున్ రెడ్డి వేసిన పిటిషన్ పై ఈరోజు విచారణ జరిగింది. తనను న్యాయవాదుల సమక్షంలో విచారించాలనే మిథున్ రెడ్డి విన్నపం పట్ల హైకోర్టు సానుకూలంగా స్పందించింది. విచారణ అధికారులు చేయి చేసుకుని, మిగతా 2 లో

గోశాల పరిస్థితి ప్రజలందరికీ...

## తెలియాలి : రోజా

నీకు, నీ అన్నకు పదవులు ఇస్తే చాలా... ఇక మాట్లాడరా?: పవన్ పై రోజా ఫైర్
తిరుమలలో జరుగుతున్న అపచారాలపై పవన్ మాట్లాడటం లేదన్న రోజా
గోవుల మరణాలను బయటపెట్టిన భూమనపై కేసులు పెట్టాలనడం సరికాదని వ్యాఖ్య
గోవులు చనిపోతుంటే పవన్ స్పందించడం లేదని మండిపాటు
ప్రభుత్వ తప్పుల్లో పవన్ భాగస్వామ్యం ఉందన్న రోజా

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మీకు, మీ అన్నకు పదవులు, ప్యాకేజీలు ఇస్తే చాలా? మీ నోరు పెగలదా? అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే మీరు... ఈరోజు తిరుమలలో ఎన్నో అపరాచాలు, ఘోరాలు జరుగుతున్నా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని మిగతా 2 లో



ఏ ముఖం పెట్టుకుని...

# మోదీవస్తున్నారు

అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలన్న షర్మిల
అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం మిగతా 2 లో



రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు...

## అండగా ఉండాలి

మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి
: బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు
మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం
రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురుచూస్తున్నారని వెల్లడి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు మిగతా 2 లో

ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు...
బంగ్లాదేశ్ తరహాలో...

## ప్రజలే పడగొడతారు

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తమకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని ఆయన అన్నారు. ఎందరో నియంతలకు మిగతా 2 లో



# సంపాదకీయం

## బంగారం... లకారం

బంగారం ధరలు కొత్త ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. బుధవారం పది గ్రాముల పసిడి ధర రూ.98,000 మార్క్‌ను దాటింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,650 పెరిగి రూ.98,100 కి చేరుకుంది. మొత్తానికి పసిడి ధర లక్షకు చేరువ అవుతోంది. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య యు ద్ధం పెరుగుతుండడంతో ప్రపంచ వ్యాప్తం గా బంగారం సురక్షితమై పెట్టుబడిగా భావించి ఇన్వెస్ట్ చేస్తున్నారు. పెరుగుతున్న బంగారం ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మరికొద్ది రోజుల్లో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతున్న క్రమంలో గోల్డ్ రేటు సరికొత్త రికార్డులను నమోదు చేస్తుండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. బంగారం ధర ఇదే రీతిలో పెరుగుతూ పోతే రాబోయే ఐదారు నెలల్లో రూ.లక్షన్నరకు చేరడం ఖాయమని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.బంగారం ధరలు భారీగా పెరగడానికి ప్రధాన కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలు, అమెరికా, చైనా మధ్య అంతకంతకూ పెరుగుతున్న టారిఫ్ యుద్ధం కారణంగా గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయి. అధిక సుంకాలు, వస్తువులు, ఖనిజాల ఎగమతులపై ఆంక్షల ఫలితంగా అమెరికాలో టెక్ కంపెనీల షేర్లు, ప్రధాన సూచీలు నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా డాలర్ సూచీ 100 కంటే దిగువకు చేరడంతో సురక్షితమని భావించి బంగారం, వెండిపైకి పెట్టుబడులు తరలి వస్తున్నాయి. మరోవైపు అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గిస్తారనే అంచనాలూ బంగారం ధర పెరిగేందుకు దోహదం పడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ ప్రకారం, నాడు 99.9 శాతం స్వచ్ఛత 10 గ్రా ముల బంగారం ధర రూ.96,450 కి చేరుకుంది. అయితే ఈ నెల 11న ఒక్క రోజే పసిడి ధర దాదాపు రూ.6,250 పెరిగింది. బుధవారం పది గ్రాముల పసిడి ధర మరుసటి రోజు రూ.1,650 పెరిగి రూ. 97,650కి చేరుకుంది. ఎంసిఎక్స్ మార్కెట్ల లో జూన్ డెలివరీకి గోల్డ్ ఫ్యూచర్ రూ. 1,984 (2.12 శాతం) పెరిగి రూ. 95,435కి చేరుకుంది. ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విపి అనలిస్ట్ జతీన్ త్రివేది మాట్లాడుతూ, మరోసారి బం గారం ధర గణనీయమైన వృద్ధిని సాధించింది.సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో కామెక్స్ గోల్డ్ 3,300 డాలర్లను దాటిందని అన్నారు. మరోవైపు కిలో వెండి ధర రూ.1900 పెరిగి రూ.99,400 కి చేరుకుంది. మంగళవారం నాడు కిలో వెం డి ధర రూ.97,500 గా ఉంది. జనవరి 1 నుంచి చూస్తే బంగారం దాదాపు రూ. 18,710 (23.56 శాతం) పెరిగింది. జనవరిలో ఈ బంగారం పది గ్రాముల ధర రూ.79,390 గా ఉంది. అదే సమయంలో వెండి ధర కూడా రూ.10,558 పెరిగి కిలో కు రూ.86,017 నుంచి రూ.99,000కి చేరుకుంది. ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధర రూ.1.10 లక్షలకు చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అ మెరికా, చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య యుద్ధం, మాంద్యం భయాల కారణంగా ఈ సంవత్సరం బంగారం ఔన్సుకు 3,700 డాలర్లకు చేరుకోవచ్చు. విదేశీ పెట్టుబడి బ్యాంకు గోల్డ్‌న్ శాచ్స్ ఈ అంచనాను విడుదల చేసింది. అంతర్జాతీయ ధరల ప్రకారం లెక్కిస్తే, భారతదేశంలో 10 గ్రా. బంగారం ధర రూ.1.10 లక్షల వరకు పెరగవచ్చు.పెట్టుబడిదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్, ద్రవ్యోల్బణ ఆందోళనలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ మాంద్యం వచ్చే ప్రమాదం పెరగడం వంటి కారణాల వల్ల ఇప్పటికే బంగారం కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది. ఇటీవలి ధరల హెచ్చుతగ్గులు, స్థూల ఆర్థిక సంకేతాలు బంగారం ధర బుల్లిష్ ట్రెండ్‌కు దారితీస్తున్నాయని గోల్డ్‌మన్ సాచ్స్, యూబిఎస్ తెలిపాయి. సెంట్రల్ బ్యాంక్ కొనుగోళ్లు పెరగడం, సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ పెరగడం, పరిమిత సరఫరా సౌలభ్యం బంగారం ధరల పెరుగదలకు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.అమెరికా వాణిజ్య సుంకాల చర్యల కారణంగా ఈ నెల ప్రారంభంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టి.. ఆ తర్వాత భారీగా పెరిగాయి. భారతీయ మార్కెట్లో బంగారం ధర లక్ష మార్క్ చేరువగా వచ్చింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఔన్స్ 4,500 డాలర్లు ధర ఉండవచ్చునని గోల్డ్‌మన్ సాచ్స్ చెబుతోంది. ఇదే జరిగితే దేశీయంగా తులం బంగారం ధర రూ.1.25 లక్షలకు చేరడం ఖాయమని అంచనా వేసింది.యూబీఎస్ కూడా బంగారం ధరలపై అంచనాలను వెల్లడించింది. ఈ ఏడాదిలో బంగారం ధరలు ఔన్సుకు 3,500 డాలర్లకు పెరుగుతాయని అంచనా వేసింది. పెరుగుతున్న సుంకాల అనిశ్చితి, బలహీనమైన ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణం, భౌగోళిక-రాజకీయ నష్టాలు కారణాలుగా తెలిపింది. మార్కెట్లో విస్తృత స్థాయిలో బంగారానికి భారీ డిమాండ్ ఉన్నప్పటికీ ధరల పెరుగుదలకు ఇంకా అవకాశం ఉందని యూబీఎస్ తెలిపింది. ట్రేడ్ వార్ మరింత ఉధృతమైతే.. బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు మాత్రం అంచనా వేస్తున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ సైతం బంగారం ధరలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతోంది. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించడంతో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి.మదుపరులు సైతం పెట్టుబడుల కోసం పసిడి వైపు మొగ్గుచూపుతున్నారు. దాంతో బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు అమాంతం పెరిగిపోయాయి. టారిఫ్‌ల నుంచి చైనా మినహా అన్ని దేశాలకు 90 రోజులపాటు రిలీఫ్ అందించడంతో ఈక్విటీ మార్కెట్లు సైతం నెమ్మదిగా తేరుకుంటున్నాయి.పసిడి ధరలపై 2025లో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనాలను మూడుసార్లు సవరించింది. తొలుత ఔన్స్ 3,300 డాలర్లుగా అంచనా వేయగా ఆపై 3,700 డాలర్లు, ఇప్పుడు 4,500 డాలర్లు అంటూ అంచనా వేసింది.

## ఏ ముఖం పెట్టుకుని...

కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి A1 మోదీ, A2 చంద్రబాబు, A3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు...

ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పూర్తికాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో మరొక ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపంద అని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని దర్శనం వెంకటయ్య అనే దళితుడిని అక్రమంగా జైలుకు పంపారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే భద్రత లేకుండా తెలంగాణలోని ఏ ఊరికైనా రావొచ్చని సవాల్ విసిరారు. ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి విదేశాల్లో విలాసయాత్రలు చేస్తుంటే ప్రజలు తప్పకుండా ఆగ్రహిస్తారని, నిందిస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక స్ఫూర్తి అవసరమని హితవు పలికారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఈ కుంభకోణం వెలుగులోకి రావాలంటే ఆర్బీఐ కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. సీబీసీ, సీబీఐ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదనను తాను విన్నానని, వారి ఆవేదన నిజమే అయితే తెలంగాణలోని ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేసినప్పుడు, తాను విధానపరమైన నిర్ణయం తీసుకున్నానని స్పష్టంగా చెప్పానని, కానీ అధికారులను బలిపశువులను చేయలేదని అన్నారు. ఈ విషయంలో విధానపరమైన నిర్ణయానికి బాధ్యత తనదేనని అన్నారు. మంచి జరిగితే తనది, చెడు జరిగితే అధికారులది అని చెప్పే సంస్కృతి తనకు లేదని అన్నారు. హెచ్‌సీయూ భూవివాదంపై రేవంత్ రెడ్డి కూడా అదే విధంగా స్పందించాలని కోరారు. తనది కాని భూమిని తాకట్టు పెట్టి టీజీఐఐసీ రుణం తీసుకోవడం తప్పు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అధికారులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం...

లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు. గురువారం ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నతమైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్రపతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాదన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకోలేదన్నారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహారాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటి ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉందన్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తున్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తించదు అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయవ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిందన్నారు.

## రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు...

బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు.. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.



## చెల్లెమ్మకు దారేదీ...?



కడప : వైఎస్ షర్మిల పయన మెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు. పదిహేనే ళ్లన నుంచి అంటే 2014 రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కోలుకునే పరిస్థితి లేదు. ఇక కోలుకోనే అవకాశాలు కూడా లేవు. టీడీపీ, వైసీపీ వంటి బలమైన పార్టీలు కూడా కాంగ్రెస్ ను కలుపుకుని పోయేందుకు ప్రయత్నించవు. అందుకే తమకు దగ్గరగా ఉన్న ఏమీ ఓటు బ్యాంకులేని కాలం చెల్లిన సిద్ధాంతాలతో పయనిస్తున్న కమ్యునిస్టులతోనే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. అందుకే వైఎస్ షర్మిలకు రాజకీయ భవిష్యత్ కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఆమె మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

## గోశాల పరిస్థితి ప్రజలందరికీ...

ఎందుకు నిలదీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మంలో గోమాతలను పూజిస్తారని... ఈరోజు గోశాలలో గోవులు చనిపోతుంటే ఎందుకు స్పందించడం లేదని రోజా అన్నారు. దేవుడితో ఎవరూ పెట్టుకోవద్దని చెప్పారు. తిరుమల విషయంలో ఎవరు తప్పులు చేసినా ఎంత పెద్దవారైనా కేసులు పెట్టాలని... కానీ, గోశాలలో జరిగిన విషయాన్ని బయటపెట్టిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసులు పెట్టాలని అనడం సరికాదని అన్నారు. గోశాల పరిస్థితికి కారణమైన వారిపై కేసులు పెట్టి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుల్లో పవన్ కల్యాణ్ కు కూడా భాగస్వామ్యం ఉందని రోజా అన్నారు. పవన్ ఏడు కొండల మెట్లను కడగాలని చెప్పారు. టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మరణించాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గోశాల వద్దకు రావాలంటూ కూటమి నేతలు సవాల్ విసిరారు. కేవలం గన్ మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో కలిసి వెళ్లవద్దని భూమనకు పోలీసులు షరతు విధించారు. కానీ, పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి గోశాలకు వెళ్లేందుకు భూమన ఇంటి నుంచి బయటకు రావడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో భూమన, వైసీపీ ఎంపీ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా రోజా అక్కడకు వెళ్లి నిరసనలో పాల్గొన్నారు. దీనిపై రోజా మాట్లాడుతూ... మీరు చెప్పినట్టుగా గోశాలకు భూమన ఒక్కరినే రమ్మంటే వస్తారని... లేదా మమ్మల్ని అందరినీ రమ్మంటే వస్తామని అన్నారు. గోశాలలోని పరిస్థితి ప్రజలకు తెలవాలని చెప్పారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఏమవుతుందో అందరికీ తెలుసని... చంద్రబాబుకు కూడా ఆ విషయం తెలుసని, పవన్ కల్యాణ్ కు ఈ మధ్యనే కొంచెం అర్థమయిందని అన్నారు.

## హైకోర్టులో మిథున్ రెడ్డికి...



దుర్భాషలాడే ప్రమాదం ఉందని మిథున్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో, విచారణ సమయంలో మిథున్ తరపు న్యాయవాదులను సిట్ కార్యాలయంలోకి అనుమతించాలని కోర్టు ఆదేశించింది. అయితే, విచారణకు న్యాయవాదులు ఆటంకం కలిగించవద్దని తెలిపింది. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న మిథున్ రెడ్డి విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. సీసీటీవీలో కనిపించేలా విచారణ జరపాలని సిట్ ను ఆదేశించింది. ఆడియో, వీడియో రికార్డింగ్ కు అనుమతిని ఇవ్వలేమని పిటిషనర్ కు తెలిపింది. మిథున్ రెడ్డి రేపు ఉదయం 10 గంటలకు విజయవాడ సీపీ కార్యాలయంలోని సిట్ కార్యాలయానికి రావాల్సి ఉంది. మరోవైపు మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టు ఇప్పటికే స్వల్ప ఊరటను కల్పించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించాలని మిథున్ రెడ్డిని ఆదేశించింది.

## భవిష్యత్తులో మరిన్ని విజయాలు...



తెలుగువారందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. రామ్మోహన్ నాయుడి నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధత యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు. ఈ గుర్తింపుతో రామ్మోహన్ నాయుడు దేశానికి, రాష్ట్రానికి మరింత సేవ చేసేందుకు ఉత్తేజితుడవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## అదే గోతిలో మిమ్మల్ని...

నిలువెత్తు నిదర్శనం కాదా? తిరుపతి టిక్కెట్ కౌంటర్ లో తొక్కిసలాట జరిగి భక్తుల ప్రాణాలు పోవడం మీ నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనం కాదా? నేడు తిరుపతి గోశాలలో వందలాది మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడం మీ నీచపు రాజకీయాలకు నిదర్శనం కాదా? నిషేధం ఉన్నప్పటికీ వెంకన్న సన్నిధిపై విమానాలు ఎగరడం మీ చేతగానితనానికి నిదర్శనం కాదా...? కొందరు భక్తులు ఆలయం ప్రధాన ద్వారం వరకు చెప్పులు వేసుకొని వసున్నారు అంటే అది మీ సోయి లేని ఏలుబడికి సాక్ష్యం కాదా? అని శ్యామల ప్రశ్నాస్త్రాలు సంధించారు. "అయ్యా బాబు గారూ... ఇది మీ సర్కార్ లో వెంకన్న సన్నిధిలో జరిగిన జరుగుతున్న అపరాధాల చిట్టా! 2024 ఏప్రిల్ నుంచి నేటి వరకు 191 గోవులు చనిపోతే, అబ్బే అదేం లేదు అని చెప్పిన మీ చైర్మన్ పై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పగలరా? నెయ్యి నెయ్యి అంటూ గోతులు తవ్వాలని చూసిన మిమ్మల్ని ఆ భగవంతుడు ఇవాళ అదే గోతిలో మిమ్మల్ని పడేశాడు.... చెరపకురా చెడేవు అంటే బహుశా ఇదే కాబోలు బాబు గారూ" అంటూ శ్యామల ధ్వజమెత్తారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన పోస్టుకు సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్, ఐ-టీడీపీలను ట్యాగ్ చేశారు.

## టిటిడి ఈవో శ్యామలరావును ....
# కలసిన గంగమ్మ గుడి చైర్మన్



పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 17: పలమనేరు శ్రీతిరుపతి గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీధర్, సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు గురువారం కలిశారు. తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో ఈవోను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను సన్మానించారు. వచ్చేనెల పలమనేరులో జరగనున్న గంగమ్మ జాతరకు టీటీడీ తరపున సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గంగమ్మ గుడి మాజీ చైర్మన్ అమ్ములు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్బిసి కుట్టి, జగన్ మరియు జనసేన నాయకులు అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## అంతర్జాల నేరాలు ....
# నివారణ కార్యాలయం ప్రారంభం

### పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించిన
### పీలేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ డా.హబీబ్ బాషా



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: అన్నమయ్య జిల్లా పీలేరు అంతర్జాల నేరాలు నివారణ, నేరాల నుండి రక్షణ లక్ష్యంగా కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదులో పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాల నేరాల నివారణ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో దక్షిణ భారతదేశ అంతర్జాల నేరాల నివారణ మరియు వాటి నుండి రక్షణ బాధ్యులు అర్జున్ పెరుమాళ్ నేతృత్వంలో కార్యాలయం ప్రారంభోత్సవం చేసామని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు శ్రీనివాసరావు, మధుకర్ స్వామి తదితరులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమాజంలో నేటి యువత సైబర్ నేరాలకు లోను కాకుండా అవగాహన తో చట్టపరిధిలో శాంతియుత బాధ్యతాయుతమైన జీవన ప్రమాణాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## టిడిపి మీడియో కోఆర్డినేటర్ గా.....
# నాగమల్లి దుర్గాప్రసాద్




శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ గా మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ను నియమించారు.ఆ మేరకు ఎమ్మెల్యే బొజ్జలవెంకట సుధీర్ రెడ్డి ప్రకటించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులతో చర్చించి నియామకాన్ని ఖరారు చేశారు.మీడియాకు సంబంధించిన వ్యవ హారాలను చూసుకునేలా బాధ్యతలు అప్పగించారు.సౌమ్యుడు,వివాదారహితుడు తెలుగు యువత పట్టణ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవంనేపథ్యంలో మీడియా తో కలిగిన సన్నిహిత సంబంధాలు ఈ పదవి రావడానికి కారణమైంది. మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికైన దుర్గాప్రసాద్ ను ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో పలువురు ఘనంగా సత్కరించా రు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఎమ్మెల్యే కార్యక్రమానికి సంబంధించి ఎప్ప టికప్పుడు సమాచారాన్ని



అందిస్తానని తెలిపారు. అలాగే విలేకరుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పాత్రికేయల అభివృద్ధి సంక్షే మానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అప్పగించిన ఈ బాధ్యతలను అంకిత భావంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

## తెలుగుదేశం పార్టీ వీరాభిమాని మేనకోడలి పెళ్లి ...
# కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 17: తెలుగుదేశం పార్టీ వీరాభిమాని కుప్పం పట్టణం కొత్తపేట కుమ్మర వీధికి చెందిన శరవణ ఓడియార్ మేనకోడలి వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని తమిళనాడు వేలూరు (ఆరని) నగరానికి చేరుకుని నూతన వధూవరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ కుమ్మర శాలివాహన సాధికార కమిటీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఓడియార్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.



# షీ సంస్థ ఆధ్వర్యంలోయోగ శ్రీ సర్టిఫికెట్ల ప్రధానం





పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: అన్నమయ్య జిల్లా పీలేరు స్థానిక వి.ఎస్. ఎన్ విద్యాసంస్థల్లోని స్మార్ట్ కిడ్స్ లో షీ దివ్యయోగ విద్యాలయం వారి చే యోగ శ్రీ అవార్డ్స్ బహుకరణలో భాగంగా యోగలో యోగా మాస్టర్ పి.వీ.ఎస్ లక్ష్మిద్వారాశిక్షణ పొందిన నాలుగు, ఐదవ తరగతి విద్యార్థి ని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను,మెడల్స్ ను ప్రధానం చేయడం జరిగింది. అని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మి న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల్ సుధాకర్ రాయల్ తెలియజేశారు.కోర్సు పూర్తి చేసు కున్న విద్యార్థిని విద్యార్థులకు వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి ప్రిన్సిపల్ పగడాల శోభారాణి ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ పంపిణీ చేయడం, జరిగినదని షీ సంస్థ అధ్యక్షురా లు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి,షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు తెలియజేశారు.

**వేసవి యోగ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి:** పీలేరు పరిసరప్రాంత చిన్నారులకు ముఖ్య గమనిక ఈనెల 25వ తారీఖున స్థానిక షీ దివ్య యోగ విద్యాలయం కోటపల్లి రోడ్డు నందు ప్రారంభమగు వేసవి యోగశిక్షణా కార్యక్రమానికి అందరూ నమోదు చేసుకో వాలని సంస్థ అధ్యక్షులు తెలియజేశారు. వేసవి శిక్షణలో చేరు విద్యార్థిని విద్యార్థులు కోటపల్లి రోడ్డులోని షీ దివ్య యోగ విద్యాల యం నందు తరగతులు నిర్వహించబడునని తెలిపారు.

# "విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చి దిద్దడం అవసరం"







కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 17: విద్యార్థులను సమాధి సేవకులుగా తీర్చి దిద్దామని ఎంఈఓ లు సిద్ధరామయ్య పోకల తాతయ్యలు అన్నారు. కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల భటులు (స్కౌట్స్ & గైడ్స్)విభాగాన్ని మండల విద్యాశాఖ అధికారులు సిద్ధ రామయ్య,పోకల తాతయ్య ప్రారంభించి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలో చదివే బాలబాలికల కోసం ఏర్పాటుచేసిన ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ద్వారా విద్యార్థుల్లో ప్రథమ చికిత్స, క్రమశిక్షణ,దేశభక్తి ,సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, రోగగ్రస్తులకు సేవ చేయడం, పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొనడం,విద్యార్థులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ ప్రాముఖ్యత ప్రాముఖ్యత మొదలైన అంశాలపై అవగాహన కలిగి ఉండి ఉత్తమ పౌరులుగా ఎదిగి ఉత్తమ స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ & గైడ్స్ కెప్టెన్లు రాజశేఖర్, విమలా విక్టోరియా,ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు,రాజేంద్ర,వేణుగోపాల్, రహమత్ భాష ,చంద్రబాబు, పద్మవేణి, సైదుల్లా తదితరులు పాల్గొన్నారు .

# పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు

## రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తుకు అవకాశం





పీలేరు,చిత్తూర్ ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: అన్నమయ్య జిల్లా పీలేరు మండలం లోని డ్వామా ఆఫీస్ నందు ఉద్యాన శాఖ మరియు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 - 26 సంవత్సరానికి కొత్తగా పండ్ల తోటల పెంపకం కోసము అర్హులైన రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణగురించి రైతు సేవ కేంద్రం సిబ్బందికి,ఫీల్డ్ అసిస్టెంట్ల కు ఎంపీడీవో ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్ర మం లో ఎంపీడీవో శివశంకర్ మాట్లాడు తూ వ్యవసాయ,ఉద్యాన సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు రైతు సేవ కేంద్రం పరిధిలో కొత్తగా మామిడి,జామ,నిమ్మ,దానిమ్మ, బత్తాయి, నేరేడు,ఉసిరి,డ్రాగన్ ఫ్రూట్, అంజూర,చింత,పనస,అవకాడో,వంటి పండ్ల తోటల పెంపకానికి రాయితీ కోసం అర్హులైన రైతులను గుర్తించి,వారి నుంచి దరఖాస్తులు స్వీకరించవలసిందిగా తెలియ జేశారు.పీలేరు ఉద్యానధికారి సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ కార్డు లేకుండా భూమి, నీటి వసతి కలిగిన రైతులు నూత నంగా పండ్ల తోటల పెంపకానికి ఉద్యాన శాఖ ద్వారా మొదటి మూడు సంవత్సరాల కు 40% సబ్సిడీ ఉంటుంది అని తెలిపా రు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాల్సిన తెలిపారు.ఏపీఓ అశోక్ రెడ్డి పండ్ల పెంపకం తో పాటు,పూలు పెంప కానికి,గడ్డి పెంపకానికి రాయితీ ఉంటుంద ని అర్హులైన రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, క్షేత్ర సహాయకులు, పాల్గొన్నారు.

# మనమిత్ర సేవలపై అవగాహన పెంచుకోండి ఎంపీడీవో





శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: కుప్పం నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన మిత్ర ప్రజలచేతిలో ప్రభుత్వం ద్వారా సుమారు 161 సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించనుందని ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు. గురువారం రాళ్ళ బుదుగురు పంచాయతీ సాతు గ్రామంలో వాట్సాప్ సేవల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరూ వారి ఫోన్ నుంచి 955 2300 009 అను వాట్సఅప్ నెంబర్ ద్వారా విద్య, పురపాలక, రెవిన్యూ, మరియు పోలీస్ సేవలు కాకుండా మొత్తం161 సేవలను భవిష్యత్తు లో కార్యాలయం చుట్టు ప్రదర్శన చేసే పని లేకుండా ఇంటివద్ద నుండి నే సేవలను పొందవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమం పై సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ప్రతి ఇంటి వద్దకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏఆర్ స్వాతి మరియు సచివాలయ సిబ్బంది తో పాటు మాజీ సర్పంచ్ చెంగారెడ్డి,వెంకట మునిరెడ్డి,వెంకటరామి రెడ్డి,సుబ్రహ్మణ్యం, మురళీ,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన బొజ్జల రిషితా రెడ్డి

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: శ్రీకాళహస్తి పట్టణం 28 వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పేట శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం అక్కడ వచ్చిన మహిళలకు, వేసవి తాపం తీర్చడానికి మజ్జిగ, నీరు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పేట శేఖర్ ను అభినందించారు. ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంఠ రమేష్, టిడిపి సీనియర్ నాయకులు శ్రీకాళహస్తి నియోజకవర్గం గౌడ సంఘ అధ్యక్షులు అంతటి రమేష్ బాబు గౌడ్, 28వ ఇంచార్జ్ భాస్కర్ గౌడ్,మహిళ అధ్యక్షురాలు సుమతి, నాయకులు వివేక్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటికి అధిక ప్రాధాన్యత..
### సర్పంచ్ గోవింద్



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: తాగునీటికీ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నా మని బొమ్మయ్యపల్లి సర్పంచ్ గోవింద్ అన్నారు.బొమ్మయపల్లి పంచాయతీ రామ కృష్ణాపురం వంటిల్లు గ్రామానికి త్రాగినీటి బోరు మోటర్ మరమత్తు గురవడంతో వంటిల్లు గ్రామస్తులు సర్పంచ్ గోవింద్ కు తెలియజేయడంతో వెంటనే సర్పంచ్ గోవిందు సుమారు 50 వేల రూపాయలతో నూతన బోరును మోటార్ ఏర్పాటు చేయడం జరిగింది. రామకృష్ణాపురం వంటిల్లు గ్రామానికి త్రాగునీరు సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు సర్పంచ్ గోవింద్ సేవ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కడం హేయమైన.....
# చర్య తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ





శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: శ్రీకాళహస్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసు నందుసోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను చేర్చడం పై కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి చర్యలు ప్రతిపక్షాల గొంతు నొక్కి వేయడమని ఇటు వంటి దుశ్చర్య పాల్పడడం వల్ల రాజ్యాం గం అబాసు పాలవుతుందని,ప్రతిపక్షాలను ఎదుర్కొనలేక ఇటువంటి కేసులు పెట్టి భయపెట్టాలనుకోవడం సబబు కాదని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్ప డు తుందని ఇప్పటి నుంచే భయాందోళన కు గురవుతున్న బిజెపి ప్రభుత్వంఅని తెలి యజేశారు.బాలగురవం బాబు మాట్లాడు తూ ఇటువంటి కేసులతో కాంగ్రెస్ పార్టీ నీ భయపెట్టలేరని బిజెపి పార్టీ కక్షపూరితం గానే కాంగ్రెస్ పార్టీ అణచి వేయాలని అగ్ర నేతలపై కేసులు బనాయి స్తున్నారని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి,తమటం వెంకట నరసింహులు, చిట్టి బాబు,ఐరాల లోకేష్ రెడ్డి, మల్లికార్జున, కర్రీముల,శివ బాలాజీ,సురేందర్ రెడ్డి, ఆంటోనీ,మునిరాజా, మహేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో .....
# పోషణ పక్వాడ కార్యక్రమం



వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: ర్యాలీ పోషకాహార పదార్థాలతో ప్రదర్శన పోషకాహార విలువలు గురించి అవగాహన తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం లోని పెద్దపాండూరు సచివాలయం)కి చెంది న పాండూరు హెచ్ డబ్ల్యు అంగ న్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ బాలింతలు మహి ళలకు యుక్త వయసు బాలికలకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు బజా వతి,శిల్ప మాట్లాడుతూ అంగన్వాడి పరి ధిలోగల మహిళలకు చిరుధాన్యాలు వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగింది రాగులు,సజ్జలు,జొన్నలు చిరుధాన్యాలలో ఐరన్,పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలియజేశారు. చిరుధాన్యా లు తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరిం చాలని ఆరోగ్యంగా ఉండాలని తెలియ జేశారు.అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతు న్నాయి. గర్భిణీగా ఉన్నప్పటి నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు సంరక్షణ పట్ల గర్భిణీలు,బాలింతలు తీసు కోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపాండూరు సచివాల యం సంబంధించిన అంగన్వాడీ టీచర్లు , తదుపరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో ....
# మీ సేవలు మరువలేనివి.
### డాక్టర్.యం.డి.పవన్ కళ్యాణ్..



వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 17: వీకోట మండలం, రామకుప్పం మండలం లో గత 34 సంవత్సరాలుగా పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో వేలమంది విద్యార్థు ల జీవితాలలో వెలుగులు నింపి పదవీ విరమణ పొందిన డాక్టర్ కవి కోకిల కొఠారి వెంకటరత్నం మరియు డాక్టర్ గడ్డం శాంత కుమారి సేవలు మరువలేనివని యం.డి. హెచ్.ఫౌండేషన్ అధినేత డాక్టర్.యం.డి. హెచ్.పవన్ కళ్యాణ్ కొనియాడారు.మాతృ భాషైన తెలుగు భాషకు తలమాణికంగా అనేక సేవలు అందించి జాతీయ రాష్ట్రస్థా యిలలో అనేక సత్కారాలు సన్మానాలు పొంది పదవీ విరమణ పొందుతున్న ఉపా ధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు చివరిగా వీకోట మండలంలోని. వీ.కోట పట్టణం నందు స్థిరపడి ఉన్న వీరు శేష జీవితంలో ఆయురారోగ్యాలతో సంతోషం గా జీవించాలని కోరుకుంటూ భవిష్యత్తులో విద్యా వ్యవస్థలో అవసరమైనప్పుడు దిశా నిర్దేశాలు చేయాల్సిందిగా విశ్రాంత ఉపా ధ్యాయులను పవన్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుణశేఖర్,వేణు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డుల పంపిణీ కార్యక్రమంలో ....

## కొత్త పేట ఇంచార్జి అప్పు (ముకేశ్



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 17: కుప్పం మునిషిపాలిటీ, కొత్త పేట,15 వ వార్డ్ కు చెందిన 177 వ బూత్ లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్డ్ ను ఇంటింటికి వెళ్లి ఇస్తున్న కార్యక్రమంలో కొత్త పేట ఇంచార్జి అప్పు (ముకేశ్ ),15 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి వి.జయలక్ష్మి,టి ఎన్ ఎస్ ఎఫ్,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మునెప్ప,మగి (మహేంద్ర ),సల్మాన్,రియాజ్,ఇస్మాయిల్, సుజి,సయ్యద్ నూర్,పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ వారోత్సవం.....

## నాల్గవ రోజు కార్యక్రమం



గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: కుప్పం నియోజకవర్గం అగ్నిమాపక శాఖ వారోత్సవం నాల్గవ రోజు కార్యక్రమంలో గుడిపల్లి మండలంలోని అగస్త్య ఇంటర్నే షనల్ ఫౌండేషన్ లో అక్కడున్న స్కూల్ పిల్లలకి అగ్ని ప్రమాదాల మీద అవగాహన కల్పించి ఈ అవగాహన




కార్యక్రమంలో పలు రకాలైన డెమోలు అనగా గ్యాస్ ఫైర్ కు సంబంధించిన డెమో ఆయిల్ ఫైర్ కి సంబంధించిన డెమో మరియు ఎవరైనా ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు వారినిఎలా రక్షించాలో దానికి సంబంధించిన రెస్క్యూ మెథడ్స్ కూడా డెమో రూపంలో చేసి చూపించడమైనది,అగ్ని ప్రమాదం



నివారణ కు సంబంధించిన కరపత్రాలను పంచడ మై నది కార్యక్రమంలో కుప్పం అగ్నిమాపకేంద్రా ధికారి డి ప్రవీణ్ కుమార్ వారి సిబ్బంది, అయినటువంటి ఆర్ మోహన్ జయ కుమార్,జి నరేష్,కే కృష్ణయ్య,వి విజయ, సి రఘుపతి,కే మని,కే రఘుపతి మరియు సీకే రామ్మూర్తి పాల్గొన్నారు.

## మన మిత్ర కార్యక్రమం

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: చిత్తూరు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండల అభివృద్ధి అధికారి ఎల్. పురుషోత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మన మిత్ర (%WhatsApp governance%) కార్యక్రమం గురించి వెదురుకుప్పం మండలంలోని అంధరు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందితో వెదురుకుప్పం మండల కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. మన మిత్ర కార్యక్రమం లో భాగంగా సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలు 9552300009 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపడం ద్వారా 224 కి పైగా పౌర సేవలను ఇంటి నుండే పొందవచ్చు అని, ప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నంబరును మన మిత్ర పేరిట సేవ్ చేసుకోమని ప్రజలకు అవగాహన పెంచేలా ప్రత్యేక కరపత్రాలు ఇవ్వాలని తెలియజేసారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 224 కి పైగా సేవలందిస్తున్నారని, జూన్ నెలకు 500 కు పైగా సేవలు అందించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్నారని, తదుపరి దశలో 1000 కి పైగా సేవలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది అని, చదువు రాని వారు కూడా కేవలం తమ వాయిస్ మెసెజ్ ద్వారా కూడా పనిచేసేలా ఏఐ ఆధారిత చాట్‌బాట్ ఏర్పాటు చేసారని తెలియజేసారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట 9552300009 నంబరును సేవ్ చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఎలిమెంటరీ స్కూల్ ను మోడరన్ స్కూల్ గా గుర్తింపు



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: జీడి నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయితీలో వేణుగోపాలపురం ఎలిమెంటరీ స్కూలును డాక్టర్ వి ఎం థామస్ ఆంధ్రప్రదేశ్ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే వారి చొరవతో , ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి. వేణుగోపాలపురం ఎలిమెంటరీ స్కూలు ను మోడల్ స్కూల్ గా మంజూరు చేయాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ గారికి చెప్పడం జరిగింది కలెక్టర్, వెంటనే స్పందించి ఎస్సీ, బీసీ ఉన్న మా స్కూలుకు మోడల్ స్కూల్ మంజూరు చేయడం చాలా సంతోషదాయకం ఉంది. డాక్టర్ వి ఎం థామస్ ఆంధ్రప్రదేశ్ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యేకి ఎం ఈ ఓ స్కూల్ టీచర్స్ స్కూల్ కమిటీ చైర్ పర్సన్,పేరెంట్స్, వేణుగోపాలపురం గ్రామస్తులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో . నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ యూనిట్ ఇంచార్జ్ బి.ఎం రవి సర్పంచ్ భారతి చిన్న స్వామి (రాము) చైర్ పర్సన్ బి బాలాజీ ఎం ఈ ఓ టీ మహేశ్వరరావు దామోదరం హెడ్ మాస్టర్ లలిత కుమారి టీచర్స్ అయ్యప్ప సుధాకర్ షణ్ముగం బూత్ కమిటీ సి రాజగోపాల్ కే గిరి నాగరాజు,మురళి తురకాని ఎం సుధాకర్,వేణుగోపాలపురం గ్రామస్తులు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 17: శ్రీకాళహస్తి ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆరవ తరగతి ప్రవేశం కొరకు జిల్లా పరిషత్ ఓబులాయిపల్లి ప్రధా నోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం రెడ్డి పల్లి రెడ్డిపల్లి ఓబులాయిపల్లి గిరిజన గ్రామాల్లో పర్యటించి విద్యార్థులను తల్లిదండ్రులను కలిసి ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఇం టింటా ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నార ని ఉచిత మధ్యాహ్న భోజన పథకం ఉచి తంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ స్కాలర్షిప్లు అందిస్తున్నారని నాణ్యమైన విద్యకొరకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం పొంది ఉన్నత విద్యలు అభ్యసించాలని తల్లిదండ్రులను విద్యార్థులను కోరారు . ఎర్రమరెడ్డిపల్లి రెడ్డిపల్లి ఓబులాయిపల్లి గిరిజన కాలనీల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను



సుమారు 15 మంది విద్యా ర్థులను ఉన్నత పాఠశాలలో ప్రవేశం కొరకు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్, తల్లిదండ్రులు,విద్యార్థులు,సి.ఆర్.పి ధన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డికి... వయా బీజేపీనా...?

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ లో రాజ్యసభ ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. వైసీపీ ఎంపీ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీగా ఉన్న స్థానాన్ని ఎన్నికల కమిషన్ భర్తీ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 29వ తేదీ వరకూ ఈ ఎన్నిక కోసం నామినేషన్లను స్వీకరించనున్నారు. 30వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. మే 2వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. మే 9వ తేదీన ఎన్నికను నిర్వహించనున్నారు. అదే రోజు ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో ఈ స్థానానికి ఎవరు ఎంపిక అవుతారన్న దానిపై పెద్దయెత్తున చర్చ మొదలయింది. ఇప్పటికే అనేక మంది ఆశావహులు మూడు పార్టీల్లోనూ ఉన్నారు. ఇప్పటి వరకూ రాజ్యసభలో జనసేనకు ప్రాధాన్యత లేదు. అయితే ఈసారి జనసేనకు అవకాశమిస్తారా? లేదా టీడీపీ ఈ స్థానం తీసుకుంటుందా? అన్నది చూడాలి. మరోవైపు రాజ్యసభలో తాను సొంతంగా బలం పెంచుకోవడానికి బీజేపీ ఈ రాజ్యసభ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే విజయసాయిరెడ్డిని ఒప్పించి రాజీనామా చేయించింది బీజేపీ కావడంతో ఆ స్థానాన్ని తమకే ఇవ్వాలని బీజేపీ కోరనుంది. అయితే ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు అవకాశం కల్పించాము కాబట్టి ఈ స్థానాన్ని తమకు ఇవ్వాలని టీడీపీ కోరనున్నట్లు తెలిసింది. మరొకవైపు జనసేనకు రాజ్యసభలో అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఆ పార్టీ కూడా ఈ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చివరకు బీజేపీదే పై చేయి అవుతుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు త్వరిత గతిన పూర్తి కావాలంటే కొన్ని పదవులు త్యాగం చేయాల్సి వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే బీజేపీకే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని ఇచ్చే అవకాశముందన్న అంచనాలు కూడా ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈరోజు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు నాయుడు కేంద్ర పెద్దలతో మాట్లాడే అవకాశముందని కూడా చెబుతున్నారు. సాయిరెడ్డి ఒకే అంటే... మరొక వైపు ఈ స్థానంలో తిరిగి విజయసాయిరెడ్డి పోటీ చేసే విషయాన్ని కూడా కొట్టిపారేయాలేమంటున్నారు. గతంలో వైసీపీ రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆర్. కృష్ణయ్య తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా తిరిగి బీజేపీలో చేరి రాజ్యసభకు పోటీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. అదే జరిగితే విజయసాయిరెడ్డికే తిరిగి బీజేపీ టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. విజయసాయిరెడ్డికి బీజేపీ ఢిల్లీ పెద్దలతో ఉన్న సంబంధాలతో ఈ ప్రచారం నిజమయ్యే అవకాశాలు లేకపోలేదు. విజయసాయిరెడ్డి కాకుంటే మాత్రం ఆంధ్రప్రదేశ్ నుంచి మరో కీలక నేతను ఈ పదవికి ఎంపిక చేసే అవకాశాలున్నాయన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

## ఏబీవీ లెక్కేంటో...

కాకినాడ : 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి దాడి కేసుపై కొత్త రాజకీయం ప్రారంభమయింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కోడికత్తి శీను కుటుంబాన్ని పరామర్శించారు. శీను తప్పు చేసి ఉండవచ్చు కానీ.. జగన్ మోహన్ రెడ్డి వైఖరి వల్ల ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ అంశంపై వైఎస్ఆర్‌సీపీకి చెందిన పత్రికలో ఓ కథనం వచ్చింది. జగన్ కోడికత్తి శీను దాడి చేసినప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా ఏబీవీనే ఉన్నారు. జగన్ పై కోడికత్తి దాడి వెనుక ఆయన ఉన్నారని ఇదే సాక్ష్యమని.. ఆరోపించింది. వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అదే ప్రకటన చేశారు. వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియాలో స్పందించారు. జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసు గురించి, శీనుకు జరిగిన అన్యాయం గురించి, విచారణ గురించి మొత్తం చర్చించడానికి తాను రెడీ అయినా.. అది సాక్షి టీవీలో అయినా సరే సిద్ధమని ప్రకటించారు. జగన్ పై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే అప్పట్లో పోలీసులపై నమ్మకం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని జగన్ , వైసీపీ తరపున హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కేంద్రం తాము నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో దర్యాప్తు చేయిస్తామని తెలిపింది. దాంతో కేసు ఏపీ పోలీసుల నుంచి ఎన్ఐఏకు బదిలీ అయింది. ఎన్ఐఏ సహజంగా.. జాతీయ భద్రతతో సంబంధం ఉన్న కీలక కేసుల్నే చూస్తుంది. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకు వచ్చేలా ఏళ్ల తరబడి ప్రయత్నించి సక్సెస్ అయిన ఇప్పుడు ప్రశ్నిస్తోంది. అలాంటి ఎన్ఐఏ.. జగన్ పై దాడి కేసును సమగ్రంగా పరిశోధించింది. కోడికత్తి శీను దాడి చేయడానికి ఎవరూ పురికొల్పలేదని తేల్చారు. అయితే ఎనఐఏ లాంటి దిగ్గజ సంస్థ దర్యాప్తులో నిజాలు తేలలేదని వైఎస్ఆర్‌సీపీఆరోపిస్తోంది. జగన్ బాధితుడిగా సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరు కావడం లేదు. దీనిపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆరేళ్లకుపైగా జనపల్లి శ్రీనివాసరావు జైలుకే పరిమితమయ్యారు. జగన్ వీరాభిమాని అయిన జనపల్లి శీను జగన్ కు భారీ మెజార్టీ రావడానికి.. సానుభూతి వచ్చేలా దాడి చేశానని చెబుతూ వస్తున్నారు. కానీ ఆయనపై వైసీపీ నేతలకు మాత్రం అభిమానం లేదు. ఆయన టీడీపీ కుట్ర కారణంగా దాడి చేశారని నమ్ముతున్నారు.

## గంటాకు వార్నింగ్...

విశాఖపట్టణం : మ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ ఆంధ్రప్రదేశ్ పరువు తీసేలా ఉందని టీడీపీ అధినాయకత్వం అభిప్రాయపడింది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. “ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ - విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి” అంటూ ట్వీట్ చేశారు.అయితే ఈ ట్వీట్ పై టీడీపీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న సొంత పార్టీపై ఇలాంటి ట్వీట్లు చేయడం ఏంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. ఇలా చేయడం పార్టీతో పాటు ప్రభుత్వం పరువు కూడా తీసినట్లవుతుందని అభిప్రాయపడింది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది.

# రద్దు చేస్తే... ప్రయాణం సాగేదెలా...

అనంతపునం : దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంతకల్ డివిజన్‌లో ధర్మవరం స్టేషన్ వద్ద యార్డ్ రీ మోడలింగ్ పనులు జరుగుతున్నాయి. దాని కారణంగా కీలక రైళ్లను రోజుల తరబడి దక్షిణ మధ్య రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే మరికొన్ని రైళ్ల రూట్ మార్చింద. కొన్నింటిని పాక్షికంగా రద్దు చేశారు.

1) 57403- తిరుపతి -గుంతకల్ ట్రైన్ 16.04.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు.
2) 57404- గుంతకల్ -తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 19.05.25 వరకు రద్దు చేశారు.
3) 57405 - తిరుపతి - కదిరి దేవరపల్లి ట్రైన్-15.04.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు.
4) 57406- కదిరి దేవరపల్లి - తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.
5) 06595- ఖాఫీ బెంగళూరు -ధర్మవరం ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.
6) 06596- ధర్మవరం -ఖాఫీ బెంగళూరు ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.
7) 77213-గుంతకల్ - హిందూపూర్ ట్రైన్ 04.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.
8) 77214- హిందూపూర్ - గుంతకల్ ట్రైన్ 05.05.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు.
9) 12765-తిరుపతి -అమరావతి ట్రైన్ మే నెల 06,10,13,17 తేదీల్లో రద్దు చేశారు.
10) 12766-అమరావతి -తిరుపతి ట్రైన్ మే నెల 05,08,12,15 తేదీల్లో రద్దు చేశారు.
11) 16571- యశ్వంత్ పూర్ - బీదర్ ట్రైన్ మే నెల 12,13,15 తేదీల్లో రద్దు చేశారు.
12) 16572-బీదర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 12,13,14,16 తేదీల్లో రద్దు చేశారు.
13) 16583-యశ్వంత్ పూర్ -లాతూర్ ట్రైన్ మే నెల 14,16, 17 తేదీల్లో రద్దు చేశారు.
14) 16584-లాతూర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 15వ తేదీన రద్దు చేశారు.
15) 11311- సోలాపూర్-హస్సన్ ట్రైన్ 11.05.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు.
16) 11312-హస్సన్ -సోలాపూర్ ట్రైన్ 12.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు

1)17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు కదిరి స్టేషన్ వరకే వెళుతుంది
2) 17248 ధర్మవరం- నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు- కదిరి నుంచి బయల్దేరుతుంది.
3) 17215- మచిలీపట్నం -ధర్మవరం- ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది.
4) 17216- ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుంది

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు

1) 17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు - కదిరి స్టేషన్ వరకే వెళుతుంది
2) 17248- ధర్మవరం- నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు - కదిరి నుంచి బయల్దేరుతుంది.
3) 17215- మచిలీపట్నం -ధర్మవరం ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది.
4) 17216- ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుంది

దారి మళ్లించిన ట్రైన్స్ ఇవే

1) 16331 ఊటు ముంబై -త్రివేంద్రం ట్రైన్ -04.05.25,11.05.25 తేదీల్లో గుంతకల్, అనంతపూర్, ధర్మవరం, హిందూపూర్ బదులుగా గుత్తి, రేణిగుంట మీదుగా వెళుతుంది
2) 07605 తిరుపతి -అకోలా ట్రైన్ 09.05,25,16.05.25 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులుగా తిరుపతి,రేణిగుంట, గుత్తి స్టేషన్‌లపై నుంచి వెళుతుంది.
3) 07606- అకోలా -తిరుపతి ట్రైన్ మే 04,11 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి వెళుతుంది.
4) 12770- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 06,09,13,16 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.
5) 12769-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 05,09,12,16 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది
6)12731-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 08,11,15 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది
7) 12732- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 07,10,14 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.
8) 07191-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 5,12 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది.
9) 07192- మదురై-కాచిగూడ ట్రైన్ మే నెల 7,14 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు పాకాల, తిరుపతి, రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది
10) 16339 ఊటు ముంబై- నాగర్ కోయిల్ ట్రైన్ మే నెల 6,7,8,10,13,14,15 తేదీల్లో గుంతకల్, అనంతపురం, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుంతకల్, గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది
11) 16340-నాగర్ కోయిల్-మదురై ట్రైన్ మే నెల 5,6,7,9,12,13,14,16 తేదీల్లో తిరుపతి,పాకాల, ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు తిరుపతి, రేణిగుంట,గుత్తి మీదుగా వెళుతుంది
12) 22715-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 10,17 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు డోన్, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది
13) 22716-మదురై-తిరుపతి ట్రైన్ మే నెల 4,11 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు తిరుపతి, రేణిగుంట, డోన్ మీదుగా వెళుతుంది
14) 16591- హుబ్బిలి-మైసూర్ ట్రైన్ 15.05.25 నుంచి 20.05.25 వరకూ గుంతకల్, అనంతపురం, ధర్మవరం బదులు బళ్లారి, రాయదుర్గ్,యశ్వంతపూర్ మీదుగా వెళుతుంది
15) 16592- మైసూర్- హుబ్బిలి ట్రైన్ 11.05.25 నుంచి 17.05.25 వరకూ ధర్మవరం, అనంతపురం,గుంతకల్, బదులు యశ్వంతపూర్, రాయదుర్గ్, బళ్లారి మీదుగా వెళుతుంది.
16) 12592-యశ్వంత్ పూర్-గోరఖ్ పూర్ ట్రైన్ మే నెల 12న యశ్వంత్‌పూర్, ఎలహంక,ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు యశ్వంత్ పూర్, గుంతకల్,బళ్లారి, రాయచూరు మీదుగా వెళుతుంది.
17) 22831-హౌరా యశ్వంత్ పూర్ ట్రైన్ మే నెల 14న డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం బదులు డోన్, గుంతకల్, బళ్లారి మీదుగా వెళుతుంది.
18) 16532 - ఖాఫీ బెంగుళూరు-అజ్మీర్ ట్రైన్ మే నెల 16న యస్వంత్ పూర్, ధర్మవరం,గుంతకల్, బళ్లారి బదులు యశ్వంత్ పూర్, బళ్లారి, హుబ్బిలి మీదుగా వెళుతుంది.
19) 16531 అజ్మీర్- ఖాఫీ బెంగుళూరు- ట్రైన్ మే నెల 12న బళ్లారి,గుంతకల్, ధర్మవరం, యశ్వంత్ పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, యశ్వంత్ పూర్ మీదుగా వెళుతుంది.
20) 16533- భగత్ కీ కోఠీ - ఖాఫీ బెంగుళూరు ట్రైన్ మే నెల 14న బళ్లారి, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, యశ్వంత్‌పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, రాయిదుర్గ్ మీదుగా వెళుతుంది
21) 22602- సాయి నగర్ షిర్డీ-చెన్నై సెంట్రల్ ట్రైన్ మే నెల 16 న గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, ఎలహంక, కృష్ణరాజపురం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది.
22) 16332- త్రివేంద్రమ్ - ఊటు ముంబై మే నెల 10 కృష్ణ రాజపురం, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036